భద్రాద్రికి కల్యాణ శోభ

- నేడే జగదభిరాముని కల్యాణం
- శ్రీరామనామంతో మార్మోగుతున్న భద్రాచల క్షేత్రం
- త్వరలో ప్రముఖ పర్యాటక క్షేత్రంగా భద్రాచలం
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను అందజేయనున్న సీఎం రేవంత్ దంపతులు
- రూ.351 కోట్లతో రామాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- రామాలయం అభివృద్ధి నమూనాను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల, కలెక్టర్లు

మన తెలంగాణ/భద్రాచలం : భద్రాచలంలో నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం వైభవోపేతంగా జరగనుంది. ఇందుకోసం భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రూ. 8 లక్షలతో 40 రకాల పూలతో అందంగా అలంకరించిన మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపంలో సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి కల్యాణం జరగనుంది. భద్రాచలంలో ఈ నెల 19న వసంతపక్ష తిరుకల్యాణ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా తొలి రోజున అంకురార్పణ నిర్వహించారు. 23న కలశ, యాగశాల అలంకరణ పూజలు, 24న గరుడ ధ్వజ పట మండల లేఖనం, 25న ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠ నిర్వహించగా గురువారం రాత్రి ఎదుర్కోలు నిర్వహించారు. నేడు శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపంలో 40 రకాల పూలతో అలంకరించిన వేదికపై స్వామి వారికి కల్యాణం జరగనుంది. ఇందుకోసం భద్రాచలంను సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు అందుబాటులో ఉండేలా సమాచార కేంద్రాలు, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే భద్రాచలం పట్టణంలో భక్తులకు వివిధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత క్లాక్ రూములు, అన్నదానం, తాగునీరు, పులిహోర పొట్లాల పంపిణీ నిర్వహించనున్నారు. కరకట్ట, గోదావరి పరిసరాల్లో షామియానాలతో తాత్కాలిక వసతి ఏర్పాటు చేశారు. పట్టణంతో పాటు మిథిలా స్టేడియంలో తాగునీరు సౌకర్యం కల్పించారు. కల్యాణ వేడుకను పురస్కరించుకొని రామాలయానికి ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టు కుంటోంది. ఈసారి నవమికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆర్టీసీ 470 బస్సులను నడుపుతోంది. దేవస్థానంలో భక్తుల రద్దీని తట్టుకొనే విధంగా ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్న దృష్ట్యా మూడు లక్షలకు పైగా లడ్డూలను సిద్ధం చేసేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం 26 సెక్టార్ల లో 31,480 మంది స్వామి వారి కల్యాణం తిలకించేందుకు అవకాశం ఉంది. ఇందులో 16,480 టికెట్లు కొనుగోలు చేసి స్వామివారి కళ్యాణం తిలకించేందుకు అవకాశం ఉండగా, స్టేడియంలోని గ్యాలరీ ద్వారా 15 వేల మంది స్వామి వారి కల్యాణాన్ని ఉచితంగా తిలకించేందుకు అవకాశం ఉంది. అలాగే మిథిలా స్టేడియంలో స్వామి వారి కల్యాణం భక్తులు వీక్షించేందుకు ప్రతీ సెక్టార్లో ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. భద్రత చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు వేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. 250 కూలర్లు, 50 టన్నుల ఏసీలను, 250 ఫ్యాన్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కల్యాణంకు తలంబ్రాలు, పట్టువస్త్రాలను సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు సమర్పించనుండగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, సీతక్కలు రానున్నారు.

భద్రాచలం ఆలయ అభివృద్ధి నమూనా చిత్రం

రెండోసారి తలంబ్రాలు సమర్పిస్తున్న సిఎం

భద్రాచలంలో సిఎం రేవంత్‌రెడ్డి నే దు రెండోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. గత ఏడాది ఏప్రిల్ 6న జరిగిన కల్యాణంలో తొలిసారిగా రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మరోసారి నేడు భద్రాచలంకు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారు. సిఎంకు స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు.

రూ.351 కోట్లతో రామాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భద్రాచలంలో నేడు రామాలయం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ నిర్వహించనున్నారు. భద్రాచలంను అభివృద్ధి చేసేందుకు రూ.586 కోట్లతో అంచనాలు రూపొందించగా తొలి విడతగా రూ.351 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఈ పనులను పుష్కరాల వరకు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రామాలయ అభివృద్ధి నమూనాను ఆవిష్కరించారు.

రెండువేల మందితో పోలీసు బందోబస్తు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భద్రాచలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. వరంగల్ రేంజి ఐజీ పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ రెండువేల మందికి పైగా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించదు న్నారు. ఇందులో ఇడిషనల్ ఎస్పీలు ఇద్దరితో పాటు 20 మంది వరకు సీఐలు ఉండనున్నారు. అలాగే ఎస్సైలు, ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబు ళ్లు, కానిస్టేబుళ్లతో పాటు మహిళా పోలీసు అధికారులు, స్పెషల్ పార్టీలు, ఆర్మ్ డ్ రిజర్వుడు సెక్షన్లు, బాంబ్ డిస్పోజబుల్ బృందాలతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

ఖాళీలకు అనుగుణంగా పోలీస్ శాఖలో ప్రమోషన్లు

- నూతన రిక్రూట్‌మెంట్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది: మంత్రి పొన్నం

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో పోలీస్ శాఖలో ఏర్పడిన ఖాళీలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రమోషన్ల చేపడుతుందని, రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గు రువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పోలీస్ శాఖపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. పోలీస్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉం దని మంత్రి స్పష్టం చేశారు. ప్రమోషన్లలో వెనకబడిన వారికి వారి సీనియార్టీకి అనుగుణంగా అవసరమయిన ఆర్థిక లబ్ధికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. నూతన నియామకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పోలీస్ ఉద్యోగులకు షిఫ్టుల వారీగా విధులు నిర్వహించే అంశంపై శాఖపరమయిన సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్య భద్రతపై తగు చర్యలు చేపడతామని వారి ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో హోంగార్డుల మార్పిడికి అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అంతకు ముందుకు ఎంఎల్‌ఏ మందుల సామేల్ మాట్లాడుతూ కానిస్టేబుళ్లకు అ లవెన్స్‌లు, ప్రమోష న్లు, ఇవ్వాలన్నారు. సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రమోషన్లలో మల్టీజోన్ 1, 2కు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. మల్టీజోన్ 1లో 2012 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన వారికి ప్రమోషన్లు వస్తే, మల్టీజోన్ 2లో 1989 బ్యాచ్‌కు చెందిన ఇంత వరకు ప్రమోషన్లు రాలేదని చెప్పారు. దీంతో పోలీసుల్లో నైరాశ్యం నెలకోంటుందని, సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసి అయినా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. హోంగార్డులకు రెగ్యూలరైజ్ చేస్తామని సిఎం రేవంత్ ఎన్నికల హామీలో చెప్పారని, దశల వారీగా అయినా రాష్ట్రంలోని హోంగార్డులను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు.

అసెంబ్లీలో మా గళాన్ని వినిపించేందుకు మైక్ ఇవ్వడం లేదు

అసెంబ్లీలో మైక్ కట్ చేయడంపై ఎమ్మెల్యే హరీశ్‌రావు

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు. ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి అని, 2023 నాటికి రూ.68 కోట్లకు చేరుకుందని పేర్కొన్నారు. కానీ.. ప్రభు త్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోందని అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆ సుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలు బాగా పె రిగిపోయాయని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆ సుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తయి ప్రజలకు మెరుగైన సేవలు అందేవి అని చెప్పారు. సిఎం సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎక్స్గ్రేషియా అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చిందని తెలిపారు. ఈ అంశాలు అన్నీ చెప్పాలని అనుకుంటే సభలో తమకు మైక్ ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు.

ఏప్రిల్ 25న కవిత కొత్త పార్టీ ప్రకటన?

నేడు నిజామాబాద్‌లో వెల్లడి

మనతెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సొంత పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఖరారు చేసినట్లు సమాచారం. ఏప్రిల్ 25న అధికారికంగా పార్టీని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి'గా, గుర్తుగా 'ధర్మగంట'ను ఎంచుకున్నట్లు సమాచారం. తన అత్తగారి ఇళ్లు ఉన్న నిజామాబాద్ వేదికగా కొత్త పార్టీ ఏర్పాటుపై ఆమె చేయనున్నారు. ఈ మేరకు నిజామాబాద్ జాగృతి కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు కవిత మీడియా సమావేశం మీడియా నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అంతకు ముందు శ్రీ రఘునాథ ఆలయం (ఖిల్లా రామందిర్)లో జరిగే శ్రీరామ నవమి వేడుకల్లో పా ల్గొంటారు. తన భర్త దేవనపల్లి అనిల్‌తో కలిసి కవిత శ్రీ సీతారాములకు ప ట్టు వస్త్రాలను సమర్పిస్తారు. శ్రీరామ నవమి వేడుకల్లో కవితతో పాటు జాగృతి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

అంగన్వాడీల వేతనం రూ.18 వేలకు పెంచాలి

ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయాలి: బీర్ల ఐలయ్య

మన తెలంగాణ/హైదరాబాద్: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీల వేతనాన్ని రూ.18 వే లకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ శాసనసభ్యు డు బీర్ల ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామస్థాయిలో బాలలను ఆరోగ్య వంతులుగా, వారి మానసిక వికాసాన్ని పెంచేందుకు పని చేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాసనసభలో గురువారం జరిగిన జీరో అవర్‌లో ఐలయ్య మాట్లాడుతూ అంగన్వాడీలకు జీతాలు పెం చడంతో పాటు పిఎఫ్ అమలు చేయాలని కోరారు. తక్కువ జీతాలతో వారు కాలం వెళ్లదీస్తున్నారని, ఇప్పటికే చాలా మం ది రిటైర్ అయినందున వారి వేతనాలను పెంచి అంగన్వాడీ కేంద్రాల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఇందుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమాధానం ఇస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

రాజకీయం చేయాలని కోరిక ఉంటే ఖద్దరు వేసుకోండి

హైడ్రా అధికారిపై బిఆర్ఎస్ ఎంఎల్ఏ వివేకానంద ఆగ్రహం

మనతెలంగాణ/హైదరాబాద్ : ప్రభుత్వ అధికారి ప్ర జలకు అందుబాటులో ఉండా లి తప్ప, రాజకీయ నాయకుడిలా వ్యవహరించకూడదని అసెంబ్లీ వేదిక గా హైడ్రా అధికారి తీరుపై బిఆర్ఎస్ ఎంఎల్ఏ కెపి వివేకానంద హితవు పలికారు. ఎవరు అధికారంలో ఉన్నా అధికారులు మాత్రం ప్రజా సేవకులుగానే ఉం డాలి అని పరోక్షంగా హెచ్చరించారు. అసెంబ్లీ గురువారం ఎంఎల్ఏ కెపి వివేకానంద మాట్లాడుతూ, హైడ్రా అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయం చేయాలని కోరిక ఉంటే ఖద్దరు చొక్కా వేసుకొని తిరగొచ్చని, దానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని అన్నారు.

అయితే, గియితే.. సిఎం అవుతా

మల్లారెడ్డి వ్యాఖ్యలతో నవ్వుల జల్లు

- ఎంఎల్ఏలు సునీత, సబిత, వివేకానందతోనూ సరదా సంభాషణ

మన తెలంగాణ/హైదరాబాద్: 'అయితే, గియితే..ముఖ్యమంత్రి అవుతా'' అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి చేసిన వాఖ్యలతో అసెంబ్లీ లాబీల్లో నవ్వుల జల్లు కురిసింది.గురువారం అసెంబ్లీ లాబీల్లో మల్లారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ప్రముఖులకు సన్ ఇన్‌లా స్ట్రోక్‌లు తగిలాయంటూ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునుద్దేశించి ఉదహరించారు. అందుకే మీరూ ముందు జాగ్రత్తగా అల్లున్ని ఎమ్మెల్యే చేశారని ఓ విలేకరి అనడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డితో సహా అక్కడున్న వారంతా పెద్దగా నవ్వారు. అప్పుడే అక్కడి నుంచి సభలోకి వెళుతున్న బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆగి ''మా మల్లన్నకు బిజెపి అధికారంలోకి రావాలని, హోంమంత్రి కావాలని ఉంది' అని అనడంతో, మల్లారెడ్డి స్పందిస్తూ 'అయితే, గియితే ముఖ్యమంత్రి అవుతా..' అనడంతో మరోసారి నవ్వులు వెల్లివెరిసాయి. ఆ సమయంలో అక్కడి నుంచి వెళుతున్న కెటిఆర్ ఏమి జరుగుతున్నదని ప్రశ్నించారు. వెంటనే ఓ విలేకరి 'సన్(కుమారుని) స్ట్రోక్, సన్ ఇన్‌లా స్ట్రోక్'పై చర్చ జరుగుతున్నదని చెప్పారు. అందుకు కెసిఆర్ అయితే తాను ఇక్కడ ఒక్క నిమిషం కూడా ఉండనని, విలేకరులు ఏదేదో రాస్తారు అంటూ ముందుకెళ్ళి పోయారు. మేనల్లునితో సమస్య ఉండదని మల్లారెడ్డి అన్నారు. తనకు ఉన్న ఆస్తులన్నీ తానే చూసుకుంటానని అన్నారు. ఎంత ఉంటాయి అని ప్రశ్నించగా, మరచిపోయా, కరోనా ఎఫెక్ట్ అని తనదైన ధోరణిలో చెప్పారు. కొంత సేపటికి అటుగా వెళుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని దగ్గరికి పిలిచి తాము సమీప బంధువులమని ఆయన విలేకరులకు చెప్పారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కూడా రావడంతో సబిత తనకు అక్క అవుతారని తెలిపారు. మళ్లీ మన (బిఆర్ఎస్) పార్టీ అధికారంలోకి వస్తే నేను హోం మంత్రి అయ్యేవాన్ని అక్కో..' అని ఏడ్చినట్లు కళ్ళపై చేతులు పెట్టుకుని నటించారు. సబిత కల్పించుకుని హోం మంత్రి కావాలంటే మా ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు ఏమి చేయాలో పెద్దాయన (కెసిఆర్) చెప్పారు కదా? అని అన్నారు. గుర్తు లేదక్కా, కరోనా ఎఫెక్ట్‌తో మరిచిపోయానని మల్లారెడ్డి తనదైన ధోరణిలో అనడంతో అక్కడ మరోసారి నవ్వుల జల్లు కురిసింది. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అక్కడికి రావడంతో వీరు కూడా మీ చుట్టమేనా? అని విలేకరులు ప్రశ్నించగా, కాదన్నారు.

మలంధర్.. ధురంధర్

ఇదంతా వింటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానందనుద్దేశించి 'ధురంధర్' అని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు వివేకానంద నవ్వుతూ 'మల్లన్న ధురంధర్' అని అన్నారు. మరో జలంధర్ కూడా ఉన్నారని మల్లారెడ్డి తెలిపారు. వివేకా తనకు కుమారునిలాంటి వాడని అన్నారు. అయితే ఆస్తిని నాలుగు భాగాలు చేయాలని వివే కా అన్నారు. నాలుగు ఎందుకని ప్రశ్నించగా, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, తనకు కలిపి నాలుగు భాగాలన్నారు. మూటలు వాళ్ళకు, మాటలు మీకు ఇస్తానంటూ మలారెడ్డి విలేకరులనుద్దేశించి చెబుతూ హా స్యం పండించారు. ఇలా లాబీల్లో కొంత సేపు పలువురు ఎమ్మెల్యేలు, విలేకరులు నవ్వుకున్నారు. మీ మాటలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఎంజాయ్ చేస్తున్నారని విలేకరులు మల్లారెడ్డితో అనడంతో ఆయన నవ్వారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
ఎక్ పరివార్ ఎక్ బ్యాంక్
జోనల్ కార్యాలయం : హైదరాబాద్, ఇం.నెం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, విరూత్ పెట్టీస్ మేజస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్-500001. ఫోన్: 040-24757005 / 24755080.
మొబైల్: 9420753667. ఈమెయిల్: cmrecovery_hyd@bankofmaharashtra.bank.in

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా/కుదువపెట్టగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నందు రావల్సిన బకాయి మొత్తము ప్లస్ దానిపై లెక్కించిన వడ్డీ మరియు భవిష్య వడ్డీ ప్లస్ వ్యయములు మరియు ఇతర ఛార్జీలతో సహా వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన అస్తులను "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన తేది: 15.04.2026న అమ్ముటకు నిర్ణయించడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు.	బకాయి మొత్తం
1	1. శ్రీ ఐచులకూర రవీందర్, తండ్రి ఐచులకూర శంకరయ్య, 4-18, తర్నికల్, కల్లాకుర్తి, తర్నికల్, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509320. 2. శ్రీమతి సులోచన, 4-18, తర్నికల్, కల్లాకుర్తి, తర్నికల్, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509320.	రూ. 88,44,016/- (రూపాయలు ఎనభై ఎనిమిది లక్షల నలభై నాలుగు వేలు మరియు పదహారు మాత్రమే) ప్లస్ లెక్కించిన వడ్డీ మరియు భవిష్య వడ్డీ ప్లస్ వ్యయములు మరియు ఇతర ఛార్జీలు అదనము

స్థిరాస్తి వివరణ : సిమ్-ఫినిష్డ్ ఫ్లాట్ నం. 201 (రెండవ అంతస్తులో), 1600 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతం మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా) బిల్ట్ అప్ ఏరియా కలిగిన స్టిల్టింగ్ మెడోస్, దానితో పాటు 73.85 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో (1274 చదరపు గజాలలో), సర్వే నంబర్లు 113/1 మరియు 113/2 లోని 152, 153, 154, 167, 158 మరియు 159 ప్లాట్లలో నిర్మించబడింది. ఇది తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి గ్రామంలో ఉంది. ఆస్తి షెడ్యూల్, భూమికి సరిహద్దులు: ఉత్తరం : 30 వెడల్పు రోడ్డు, దక్షిణం: 30 వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పడమర : ఫ్లాట్ నెం. 155 మరియు 156. ఫ్లాట్ నెం. 201 సరిహద్దులు: ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం: లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం. 202, తూర్పు : ఖాళీ ప్రదేశం. పడమర : కారిడార్ మరియు ఫ్లాట్ నంబర్ 204. దానిపై నిర్మించిన భవనాలు మరియు నిర్మాణాలతో కలిసి.

రిజర్వు ధర: రూ. 63,36,000/- ధరావత్తు సొమ్ము (ఇఎండి): రూ. 6,33,600/-

ఇ-వేలం తేది: 15.04.2026 ఉ॥ 11.30 గం.ల నుండి సా॥ 05.00 గం.ల మధ్య

బిడ్ మరియు ఇఎండి దాఖలుకు చివరి తేది: 14.04.2026

సంప్రదించండి వివరములు : 9420753667. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్ సైట్ ఆనగా https://www.bankofmaharashtra.in; https://www.baanknet.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయండి

గమనిక: గెలుపొందిన బిడ్డరు చట్టప్రకారం వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము లేదా ఏవైనా ఇతర వ్యయాలవంటి కన్వెయన్స్ కొరకు చెల్లించదగు ఛార్జీలు/ఫీజులన్నింటిని భరించాలి. అన్ని చట్టబద్ధ/ చట్టబద్ధేతర బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్లు, ఛార్జీలు/ ఫీజుల మొదలగునవి గెలుపొందిన బిడ్డరుదారునే భాధ్యత.

ప్రదేశము: హైదరాబాద్, తేది: 26.03.2026 సం/- చీఫ్ మేనేజర్, రికవరీ ఇన్‌చార్జ్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
జోనల్ ఆఫీస్ ప్రైస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్: నం. 3-5-822/5, 1వ అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్-500029.
ఇ-మెయిల్ : armhyd@bankofbaroda.co.in

SARFAESI యాక్ట్, 2002 క్రింద చదవ మరియు స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 9(1)లోని నిబంధనలు చూడుము

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 9(1) నిబంధనలతో చదువుకొని చర మరియు స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి బోర్రోవర్(లు), రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన చర మరియు స్థిరాస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి అధీకృత అధికారి ద్వారా సాంకేతికము చేసుకొని, క్రింద తెలిపిన భాగాలలో వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలాగే" మరియు "రికార్డ్ ప్రాపంచికత లేకుండా" పద్ధతిలో అమ్మబడును.
రుణగ్రహీత/లు/హామీదారు/లు/సెక్యూర్డ్ ఆస్తి/లు/బకాయిలు/రిజర్వు ధర/ఇ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్డు పెంపుదల మొత్తం యొక్క వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

రుణగ్రహీత/లు / హామీదారు/ల పేరు మరియు చిరునామా	స్థిరాస్తుల యొక్క వివరణ	మొత్తం బకాయిలు	ఇ-వేలం తేది & సమయం	1) రిజర్వు ధర 2) అస్తి యొక్క ధరావత్తు మొత్తం 3) బిడ్డు పెంపుదల మొత్తం	స్థిరాస్తుల స్థితి (స్వాధీనత/ స్వాధీనం కాదు)	తేదీ & సమయం మరియు చిరునామా
I. 1) మెస్సర్స్ విజయ సిరో ఛాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: 8-2-686/బి-5/జి-1, అశోక మహల్, కిమ్స్ ఎన్క్లేవ్, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 2) మెస్సర్స్ విజయ సిరో ఛాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 8-2-269/ఎస్/63, ఫ్లాట్ నం. 63, సాగర్ సొసైటీ, రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. 3) మెస్సర్స్ విజయ సిరో ఛాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నం. 496/ఎ, 496/ఎఎ, 496/ఇ, 493/ఎ/2, కుస్రి గ్రామ, మంచాల మండల్, మహబూబ్‌నగర్-509001 పద్మగల ఫ్యాక్టరీ. II) 1) శ్రీ ఎస్ ప్రసన్న కుమార్ తండ్రి శ్రీ ఎస్.ఎస్.ఎం. ప్రసాద్ రావ్, ఇం.నెం. 8-2-268/4, ఫ్లాట్ నం.301, హ